



# కలం కౌంటర్

KALAM COUNTER TELUGU DAILY

తెలుగు దినపత్రిక

సంపుటి : 7 సంచిక : 172

పేజీలు : 6 వెల రూ.4/-

Circulated by : Krishna, Guntur, Prakasam, Nellore, West Godavari, Khammam, Hyderabad, Chittor

ఆదివారం 19 నవంబరు 2023


## పత్రికా రంగానికి పుట్టినిల్లు మచిలీపట్నం లో

# ఈ - పేపర్ ప్రారంభం అభినందనీయం

- ఈ -పేపర్ ప్రారంభించిన మేయర్ వెంకటేశ్వరమ్మ
- శుభాకాంక్షలు తెలిపిన వైసీపీ, టీడీపీ, జనసేన నాయకులు, వివిధ సంఘాల ప్రతినిధులు
- పత్రికకు అండగా ఉంటామని స్పష్టం చేసిన నాయకులు






**మచిలీపట్నం కల్చరల్,కలంకౌంటర్ :** పత్రికా రంగానికి పుట్టినిల్లు అయిన మచిలీపట్నంలో కలంకౌంటర్ ఈ - పేపర్ ప్రారంభించడం అభినందనీయమని మేయర్ చిటికిన వెంకటేశ్వరమ్మ అన్నారు. కృష్ణా జిల్లా మచిలీపట్నం శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో శనివారం కలం కౌంటర్ ఈ పేపర్ ప్రారంభించిన సందర్భంగా మాట్లాడుతూ .ప్రజలకు ఉపయోగపడే తెలుగు వార్తలు ఒక్క క్లిక్ ద్వారా చూసే అవకాశం కలిగించడం పత్రిక యాజమాన్యం ఆలోచనకు అద్దం పడుతుంది. చిన్న పత్రిక లు ఈ - పేపర్ నిర్వహణ కు శ్రీకారం చుట్టడం సాహసపేతమైన నిర్ణయం అన్నారు. రాష్ట్రంలో జరిగే ముఖ్యమైన వార్తలు ఒక్క చోటకు తెచ్చి పాఠకులకు అందించే కార్యక్రమం ప్రారంభించిన రవికుమార్ ను ప్రశంసించాలన్నారు. పత్రికను చూస్తే ఎంత కష్టపడి ఇష్టంగా నడుపుతున్నారో అర్థం అవు తుందన్నారు.ఈ - పేపర్ ప్రారంభించిన సంద ర్భంగా శుభాకాంక్షలు తెలిపి దిన దినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమం లో వైసీపీ, టిడిపి, జనసేన నాయకులు, వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. పత్రిక అభివృద్ధి కి అన్ని రకాలుగా అండగా ఉంటామని పలువురు నాయకులు స్పష్టం చేశారు. తొలుత వాసవి అమ్మవారి చెంత కలం కౌంటర్ దినపత్రిక అధినేత రవికుమార్, కుటుంబ సభ్యులు, దేవస్థానం పాలక వర్గం అష్టోత్తర పూజ నిర్వహించారు.



- లోపలి పేజీలలో











## ఏపీలో మందుబాబులకు షాక్

## మళ్లీ పెరిగిన మద్యం ధరలు

- మద్యం ధరలను పెంచుతూ ఎక్సైజ్ శాఖ ఉత్తర్వులు
- క్వార్టర్ పై రూ. 10, ఫుల్ బాటిల్ పై రూ. 20 పెంపు
- కొన్ని రకాల బ్రాండ్ల ధరల్లో తగ్గుదల



**అమరావతి, కలంకౌంటర్ :** మందుబాబులకు ఏపీ ప్రభుత్వం షాకిచ్చింది. మరోసారి మద్యం ధరలను పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసింది. క్వార్టర్ పై రూ. 10, ఫుల్ బాటిల్ పై రూ. 20 పెంచుతూ ఎక్సైజ్ శాఖ ఉత్తర్వులు ఇచ్చింది. గతంలో రూపాయల్లో విధించే అదనపు రిటైల్ ఎక్సైజ్ ట్యాక్స్ ను శాతాల్లోకి మారుస్తున్నట్టు ఎక్సైజ్ శాఖ ప్రధాన కార్యదర్శి రజత్ భార్గవ తెలిపారు. ఈ విధానంతో కొన్ని రకాల మద్యం బ్రాండ్ల ధరలో తగ్గుదల కనిపించింది. ఫారిన్ లిక్కర్ పై ధరలు సవరించలేదని ఎక్సైజ్ శాఖ తెలిపింది. పెరుగుతున్న రవాణా, ఇతర ఖర్చుల నేపథ్యంలో ధరలు పెంచాల్సి వచ్చిందని పేర్కొంది. సరఫరాదారులకు ఇచ్చే ధరను 20 శాతం పెంచుతున్నట్టు తెలిపింది. ఐఎంఎఫ్ఎల్ కనీస ధర రూ. 2,500 లోపు ఉంటే దానిపై 250 శాతం, రూ. 2,500 దాటితే దానిపై 150 శాతం, బీరుపై 225 శాతం, వైన్ పై 200 శాతం, ఫారిన్ లిక్కర్ పై 75 శాతం ఏఆర్ఈటీ ఉంటుందని వెల్లడించింది.




# అవినీతిపై మాట్లాడితే వ్యక్తిగత దూషణలు చేస్తున్నారు

- బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి
- మహేంద్ర కుటుంబాన్ని పరామర్శించిన పురందేశ్వరి



**కాకినాడ,కలంకౌంటర్ :** కడియం మండలం బుర్రిలంకలో ఇసుక మాఫియాను ప్రజల్లోకి తీసుకువెళ్ళేందుకు జనసేనతో కలిసి ర్యాంపును పరిశీలించామని బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి పేర్కొన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలు, అవినీతిపై మేము మాట్లాడితే మాపై వ్యక్తిగత దూషణలకు పాల్పడుతున్నారన్నారు. రుజువులతో మేము మాట్లాడితే ప్రభుత్వం సమాధానం చెప్పటం లేదన్నారు. జేపీ కంపెనీకి అనుమతి పూర్తయిందని పురందేశ్వరి అన్నారు. రూ.48 కోట్లకు ఇక్కడ ఇసుక అక్రమ తవ్వకాలు జరిపేందుకు ఒప్పందం కుదుర్చుకున్నారన్నారు. పర్మిట్లపై ఎవరి సంతకం లేదన్నారు. ఒకొక్క లారీకి 30 టన్నుల ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి ఇసుక అక్రమ తవ్వకాలపై సమాధానం చెప్పాలని పురందేశ్వరి తెలిపారు.

**మహేంద్ర కుటుంబాన్ని పరామర్శించిన పురందేశ్వరి :** తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు మండలం దొమ్మేరు గ్రామంలో దళిత యువకుడు మహేంద్ర కుటుంబాన్ని బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి పరామర్శించారు. హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపి నిందితులను వెంటనే శిక్షించాలని డిమాండ్ చేశారు. జాతీయ ఎస్సీ కమిషన్ ఫిర్యాదు చేస్తామని, హోం మంత్రి తానేటి వనిత అనుచరుడికే ఇలా జరిగితే సామాన్య ప్రజలకు భద్రత ఎక్కడి నుంచి వస్తుందన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నా ఎస్సీలు, నా బీసీలు, నా మైనార్టీలు అంటూ సామాజికయాత్రలు చేస్తున్నారని, దళితుడైన మహేందర్ కు అన్యాయం జరిగితే ఈ ప్రభుత్వం ఏం న్యాయం చేస్తుందని పురిందేశ్వరి ఆరోపించారు.

# దుర్గమ్మను దర్శించుకున్న కేంద్ర పర్యాటక శాఖ కార్యదర్శి విద్యావతి




**విజయవాడ,కలంకౌంటర్ :** ఇంద్రకీలాద్రి శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో దుర్గమ్మ ను కేంద్ర పర్యాటక శాఖ కార్యదర్శి వి. విద్యావతి శనివారం దర్శించుకున్నారు. దర్శనార్థం ఆలయమునకు విచ్చేసిన కేంద్ర పర్యాటక శాఖ కార్యదర్శి వి.విద్యావతి తో పాటు ఎన్.టి.ఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీ రావు, మునిసిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్, సబ్ కలెక్టర్ అదితి సింగ్, ప్రముఖ సంగీత కళాకారులు డా.మల్లాది రవికుమార్ ఇతర అధికారులు ఉన్నారు. వీరికి ఆలయ కార్యనిర్వాహణాధికారి కె. ఎస్ రామరావు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి అమ్మవారి దర్శనం కల్పించారు. అనంతరం వీరికి వేదపండితులు వేదాశీర్వచనం చేయగా కార్యనిర్వహణాధికారి అమ్మవారి ప్రసాదములు, వస్త్రం అందచేశారు

# గుడివాడ బైపాస్ రోడ్డులో గోతుల ఆంధ్ర ప్రదేశ కు దారేది నిరసన కార్యక్రమం చేపట్టిన టిడిపి జనసేన శ్రేణులు



**గుడివాడ, కలంకౌంటర్ :** ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ధర్నాలు చేసిన వైసిపి నేతలు, అధికారంలోకి వచ్చిన తర్వాత సంపాదనే పరమావధిగా మారిందని గుడివాడ టిడిపి మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు ఆరోపించారు. కృష్ణాజిల్లా గుడివాడ బైపాస్ రోడ్డులో టిడిపి - జనసేన ఉమ్మడి అధ్వర్యంలో గుంతల ఆంధ్ర ప్రదేశ్ కు దారేది నిరసన కార్యక్రమాన్ని రావి ఆధ్వర్యంలో నిర్వహించారు.బైపాస్ రోడ్డులో ప్రమాద భరితంగా ఉన్న గోతుల వద్ద టిడిపి జనసేన శ్రేణులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద పెట్టున నినాదాలు చేశారు.టిడిపి హయంలో తప్ప గత నాలుగున్నరెళ్ళలో రాష్ట్ర అభివృద్ధికి వైసిపి ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టలేదని నాయకులు మండిపడ్డారు.అధికార మదంతో ఉన్న వైసిపి నేతలకు తమ చేతిలో చావు దెబ్బ తప్పదని టిడిపి జనసేన నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గుడివాడ, రూరల్ మండలం టిడిపి అధ్యక్షులు దింట్యాల రాంబాబు, వాసే మురళి, జనసేన పార్టీ పట్టణ అధ్యక్షుడు మజ్జి శ్రీనివాస్, సాయన్న రాజేష్, పెద్ద సంఖ్యలో పాల్గొన్న టిడిపి జనసేన నేతలు.

# కందుకూరు:60 అడుగుల రోడ్డులో నూతన ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు..



**కందుకూరు,కలంకౌంటర్ :** పట్టణంలోని 60అడుగుల రోడ్డులో ఉన్న లో-ఓల్టేజి సమస్యను అధికారులు పరిష్కరించారు.గత కొన్నేళ్లుగా లో- ఓల్టేజి కారణంగా నివాస గృహాల వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.శాసనసభ్యుల మహీధర్ రెడ్డి గారి దృష్టికి సమస్యను తీసుకొని వెళ్లడంతో, స్పందించిన విద్యుత్ శాఖ అధికారులు 60 అడుగుల రోడ్డులో నూతనంగా 100కేవి ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేశారు. ఈ ట్రాన్స్ఫర్మర్ వలన సాయినగర్,60అడుగుల రోడ్డులో ఉన్న గృహాలకు అంతరాయం విద్యుత్ లేకుండా సరఫరా అవుతుందని విద్యుత్ శాఖ ఏ.డి.ఈ రాఘవేంద్ర, పట్టణ ఏ.ఈ నరసింహారావులు తెలిపారు.

# పొత్తుల పేరుతో కొట్టుకుంటున్న జనసేన, టీడీపీ పార్టీలు

- ఫామ్ హౌస్ కి పరిమితం అయిన వ్యక్తి పవన్ కళ్యాణ్
- జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులను సందర్శించిన మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు





**విజయవాడ,కలంకౌంటర్ :** స్థానిక పశ్చిమ నియోజకవర్గంలోని 34,49,52 డివిజన్లలో 3 సచివాలయలలో పరిదిలో శనివారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులను మాజీ మంత్రి, పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు సందర్శించారు. అనంతరం వైద్యం చేయించుకున్న ప్రజలకు మందులు పంపిణీ చేసి వైద్య పరీక్షలు ఏ రకంగా చేస్తున్నారో పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వెలంపల్లి మాట్లాడుతూ 3 సచివాలయాల పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులను నిర్వహించామన్నారు. అన్ని శాఖల సమన్వయంతో ఆరోగ్యసురక్ష క్యాంపు చాలా విజయవంతంగా సాగుతుందని, ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. ప్రజల వద్దకు వైద్యాన్ని తీసుకువచ్చిన వ్యక్తి జగన్ మోహన్ రెడ్డి అని కొనియాడారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. ఫామ్ హౌస్ కి పరిమితం అయిన వ్యక్తి పవన్ కళ్యాణ్ అని, టీడీపీని ఎలా మోస్తున్నాడో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. పొత్తుల పేరుతో జనసేన, టీడీపీ పార్టీలు కొట్టుకుంటున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ రాయన బాగ్యలక్ష్మి, ఆయా డివిజన్ల కార్పొరేటర్లు బండి పుణ్యశిల, గౌడిపేరు సుధీర్, చేపూరి శ్రీను, విశ్వనాధ రవి, యశోధర్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ఫుడ్ డెలివరీలా మద్యం డోర్ డెలివరీ

- టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు



**గుంటూరు,కలంకౌంటర్ :** మద్యపాన నిషేధం చేస్తానన్న సీఎం జగన్ ఊరూ వాడా నాసిరకం లిక్కర్ తెచ్చి ప్రజల జీవితాలను నాశనం చేస్తున్నారని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ధ్వజమెత్తారు. బ్లాక్‌లో సినిమా టికెట్లు అమ్మిన మాదిరి వైసీపీ నేతలు నాసిరకం మద్యాన్ని అమ్ముతున్నారని దుయ్యబట్టారు. మంగళగిరిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో అచ్చెన్న మాట్లాడారు. ఫుడ్ డోర్ డెలివరీ చేసినట్లు మద్యం డోర్ డెలివరీ చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో నాసిరకం మద్యం తయారీ నుంచి అమ్మకం వరకూ మొత్తం సీఎం జగనే చేయిస్తున్నారని అచ్చెన్న విమర్శించారు. కల్తీ మద్యం తాగి రాష్ట్రంలో గత నాలుగేళ్లలో 34 వేల మంది చనిపోయారన్నారు. మద్యం ద్వారా ప్రభుత్వ అధికారిక ఆదాయం రూ.1.14 లక్షల కోట్లయితే అనధికారికంగా సీఎం జగన్‌కు రూ.లక్ష కోట్ల సొంత ఆదాయం వచ్చిందని అచ్చెన్న ఆక్షేపించారు. ధరలు పెంచితే మద్యం తాగేవారు తగ్గుతారన్నది ఓ పిచ్చి వాదన అని మండిపడ్డారు. వైసీపీ పాలనలో ఏటా మద్యం ధరలు పెరిగాయే కానీ ఎక్కడా తగ్గలేదన్నారు. మేనిఫెస్టోలో కనీసం 30 శాతం హామీలు కూడా నెరవేర్చకుండా 99 శాతం హామీలు అమలు చేశామని జగన్ చెప్పడం సిగ్గుచేటని దుయ్యబట్టారు.

**కల్తీ మద్యానికి వారే ఎక్కువగా బలి :** మేనిఫెస్టో బైబిల్ అన్నాడు, మేనిఫెస్టో ఖురాన్ అన్నాడు. మద్యనిషేధ హామీని తుంగలో తొక్కాడు. నవరత్నాల్లో ఒక రత్నమని ప్రజల్ని నమ్మించి ఆ రత్నం ద్వారానే నాలుగేళ్లలో తన ఖజానాకు లక్ష కోట్లు తరలించాడంటూ సీఎం జగన్ పై టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఏపీలో మరోసారి మద్యం ధరలు పెంచిన నేపథ్యంలో అచ్చెన్నాయుడు మంగళగిరిలోని టీడీపీ ప్రధాన కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. అధికారంలోకి వచ్చాక జగన్ 30 శాతం హామీలు కూడా నెరవేర్చలేదని అచ్చెన్నాయుడు విమర్శించారు. నవరత్నాల్లో ఒకటన్న మద్యనిషేధ హామీని జగన్ రెడ్డి రాయిగా మార్చి మహిళల జీవితాలపైకి విసిరాడని మండిపడ్డారు. మద్య నిషేధంలో భాగంగా జగన్ మద్యం ధరలు పెంచడంలేదు. తన దోపిడీ కోసం పెంచుతున్నాడని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. రాష్ట్రంలో మద్య నిషేధం జరిగితే 2020-21తో పోలిస్తే మద్యం అమ్మకాలు ఎందుకు పెరిగాయో జగన్ చెప్పాలని నిలదీశారు. చంద్రబాబు హయాంలో ఐదేళ్లలో మద్యం అమ్మకాలపై రూ.50 వేల కోట్లు వస్తే జగన్ నాలుగేళ్ల పాలనలో రూ.2.10 లక్షల కోట్లు వచ్చాయని వివరించారు. దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా మద్యంపై వచ్చే ఆదాయాన్ని 15 ఏళ్లు తాకట్టు పెట్టి రూ.30 వేల కోట్లు అప్పు తెచ్చిన అసమర్థుడు జగన్ రెడ్డి అని అచ్చెన్నాయుడు విమర్శించారు. జగన్ నోరు పెద్ద అబద్ధాల పుట్ట. నోరు తెరిస్తే జగన్ రెడ్డి నా ఎస్సీ... నా ఎస్టీ, నా బీసీ, నా మైనారిటీలు అంటారు. తన కల్తీ మద్యానికి వారినే ఎక్కువగా బలిచేస్తున్నాడు. జగన్ రెడ్డి కల్తీ మద్యానికి ఎక్కువగా బలైపోతున్న వారిలో దళితులే ముందు వరుసలో ఉన్నారు. నిత్యం రెక్కల కష్టం చేయడం, వచ్చిన అరకొర సొమ్ములో తమ కష్టం తాలూకు బాధను మర్చిపోవడానికి మద్యం సేవించడం అనేది అందరూ చేసేదే. అలా రెక్కాడితే గానీ డొక్కాడని 35 వేల మందిని తన నాలుగేళ్ల పాలనలో జగన్ రెడ్డి కల్తీ మద్యంతో బలి తీసుకున్నాడు. జగన్ రాష్ట్రంలో అమ్ముతున్న మద్యం విషం కంటే ప్రమాదకరమైందని ఇప్పటికే తేలింది. టీడీపీ నేతలు గతంలో పరిశోధనశాలల్లో పరీక్షించి మరీ జే బ్రాండ్ మద్యంలోని హానికారక రసాయనాల గుట్టుమట్లను ప్రజల ముందు ఉంచారు. అలాంటి మద్యం అమ్ముతూ పేదల జీవితాలు తన ధన దాహానికి బలిచేస్తూ జగన్ రెడ్డి తన ఖజానా నింపుకుంటున్నారని తీవ్ర విమర్శలు చేశారు. టీడీపీ ప్రభుత్వం వచ్చిన వెంటనే జగన్ రెడ్డి నాలుగేళ్లలో సాగించిన మద్యం దోపిడీపై న్యాయవిచారణ జరిపిస్తుంది. కల్తీమద్యం అమ్మకాలు నిషేధించి నాణ్యమైన మద్యం తక్కువ ధరకు లభించేలా చూస్తామని స్పష్టం చేశారు. గతంలో జగన్ మద్య నిషేధం అంశంపై చేసిన ప్రసంగాలను అచ్చెన్నాయుడు ఈ మీడియా సమావేశంలో ప్రదర్శించారు.

# బ్యాంకింగ్ చరిత్రలో మచిలీపట్నానికి ప్రత్యేక స్థానం ఉంది

- యూనియన్ బ్యాంక్ రీజనల్ మేనేజర్ కే. వెంకట్రావు





**మచిలీపట్నం,కలంకౌంటర్ :** వంద సంవత్సరాల క్రితం భోగరాజు పట్టాభి సీతారామయ్య వంటి మహనీయులు మచిలీపట్నంలో ప్రారంభించిన ఆంధ్ర బ్యాంక్ భారతదేశం అంతా విస్తరించి మచిలీపట్నం చరిత్రను సుస్థిరం చేసిందని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ కే.వెంకట్రావు అన్నారు. ఆంధ్రాబ్యాంక్ శతజయంతి ఉత్సవాల సందర్భంగా ఆంధ్రాబ్యాంక్ రిటైర్డ్ ఉద్యోగస్తుల సంఘం ఆధ్వర్యంలో శనివారం మచిలీపట్నం 22వ డివిజన్ దేవుని తోట యానాదుల కాలనీలో వంద మందికి శీతాకాలం పరిష్కరించుకుని దుప్పట్లు పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సేవ కార్యక్రమాన్ని ప్రారంభించిన యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజనల్ మేనేజర్ కే. వెంకట్రావు మాట్లాడుతూ ఆంధ్ర బ్యాంకు నుండి పదవి విరమణ చేసిన, సంస్థ శత జయంతి ఉత్సవాలు చేస్తున్నందుకు రిటైర్ ఆంధ్ర బ్యాంకు ఉద్యోగులను అభినందించారు. తన పదవీకాలంలో రీజనల్ మేనేజర్ గా ఆంధ్ర బ్యాంకు పు మచిలీపట్నంలో సేవ చేసే అదృష్టం తనకి కలిగిందని వెంకట్రావు అన్నారు. మచిలీపట్నం బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు లంకిశెట్టి బాలాజీ మాట్లాడుతూ చలి లో బాధపడుతున్న పేద వారిని గుర్తించి భోగరాజు పట్టాభి సీతారామయ్య పేరు మీద పేదవాళ్లకు దుప్పట్లు అందజేయడం ఎంతైనా ఆదర్శప్రాయం అని అన్నారు. మచిలీపట్నంలో భోగరాజు పట్టాభి సీతారామయ్య స్మారక భవనానికి యూనియన్ బ్యాంకు 40 కోట్ల రూపాయలు మంజూరు చేయటం పట్టాభి సీతారామయ్య పట్ల గౌరవాన్ని తెలియజేస్తుందని అన్నారు. రిటైర్డ్ బ్యాంక్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు కొల్లు సాయి మోహన్ రావు మాట్లాడుతూ ఆంధ్ర బ్యాంకు లో పనిచేయటం తమ జీవితంలో అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు తమ పదవి విరమణ చేసిన భోగరాజు పట్టాభి సీతారామయ్య సేవాస్ఫూర్తి లో భాగంగా కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు తెలియజేశారు. మదర్ తెరిసా సేవా సమితి అధ్యక్షులు పైడిపాముల గురు ప్రసాద్ మాట్లాడుతూ ఉద్యోగస్తులు సేవా కార్యక్రమాలు చేయటం ఎంతో సంతోషమని అన్నారు సంస్థను గుర్తు పెట్టుకొని సేవ చేయటం ఆదర్శప్రాయం అన్నారు. ఈ కార్యక్రమంలో 22వ డివిజన్ కార్పొరేటర్ యాకసిరి వెంకటేశ్వరరావు, రిటైర్డ్ ఆంధ్ర బ్యాంక్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు ఆర్. రాజారాం, తుర్లపాటి గిరీష్ బాబు రీజినల్ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కార్యదర్శి వై. దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ "హస్తం" పేదల నేస్తం



**మధిర,కలంకౌంటర్ :** కాంగ్రెస్ ..హస్తం పేదల నేస్తం రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే పేదల బ్రతుకులు మారతాయి అని కాంగ్రెస్ పార్టీ యువకిశోరం సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క తనయుడు సూర్య విక్రమాదిత్య పేర్కొన్నారు. శనివారం మధిర మున్సిపాలిటీ పరిధిలోని 17వ వార్డులో మల్లు భట్టి విక్రమార్క తనయుడు మల్లు విక్రమాదిత్య డివిజన్ అధ్యక్షుడు తలుపుల వెంకటేశ్వర్లు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రంగా హనుమంతరావు ఆధ్వర్యంలో సాయిబాబా గుడిలో ఎమ్మెల్యే విజయానికి కాంక్షిస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించి, ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ హస్తం గుర్తుకు ఓటేసి మల్లు భట్టి విక్రమార్కను అత్యధిక మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. బట్టి విక్రమార్క మధిరను మరింత అభివృద్ధి చేసి చూపిస్తారని ప్రజలను ఓటు అభ్యర్థించారు.ఈ కార్యక్రమంల మొండితోక సుధాకర్, కోనదని కుమార్ రంగా శ్రీను, మునుగుటి వెంకటేశ్వర్లు, దేవి శెట్టి రంగా,రాజు, ఎర్రగుంట రమేష్, యన్నం కోటేశ్వరరావు, టీవీవీ రెడ్డి, పారుపల్లి విజయ్ కుమార్ రాజేందర్, చెక్రీ ,మరియు కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

# ప్రతి ఓటు విలువైనదే..30న అందరూ ఓటు హక్కు వినియోగించుకోవాలి : మంత్రి కేటీఆర్



**హైదరాబాద్,కలంకౌంటర్ :** ప్రతి ఓటు విలువైనదే.. పౌరులం దరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ పిలుపునిచ్చారు. ఓటు హ క్కు వినియోగంపై మంత్రి కేటీఆర్ ట్వీట్ చేశారు. నవంబర్ 30వ తేదీన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలి. పట్టణ ప్రాంతాల్లో 50 శాతం కంటే తక్కువ పోలింగ్ నమోదు అవుతుం దని విమర్శలు ఉన్నాయి. ఈ సారి ప్రజలంతా పెద్ద ఎత్తున ఓటిం గ్‌లో పాల్గొనాలి. ఓటు హక్కు వినియోగించుకోవడం పౌరులం దరి బాధ్యత. మీరు ఓటు వేయండి.. ఇతరులు కూడా ఓటేసేందు కు ప్రోత్సహించండి. బీఆర్ఎస్‌కు మద్దతుగా నిలుస్తున్న ప్రజలందరికీ ధన్యవాదాలు. సీఎం కేసీఆర్ పాలనలో తెలంగాణ అద్భుత ప్రగతి సాధించింది. గడిచిన తొమ్మిదేండ్లలో తెలంగాణ ఉన్నత శిఖరాలకు చేరింది. భవిష్యత్‌లో అభివృద్ధి కొనసాగేందుకు బీఆర్ఎస్‌కు మద్దతు ఇవ్వాలని కేటీఆర్ విజ్ఞప్తి చేశారు.

# "గుంతల ఆంధ్రప్రదేశ్‌కు దారేది" కార్టూన్‌ను ఎక్స్‌లో పోస్టు చేసిన పవన్





**అమరావతి,కలంకౌంటర్ :** "గుంతల ఆంధ్రప్రదేశ్‌కు దారేది" కార్టూన్‌ను ఎక్స్‌లో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పోస్టు చేశారు. ఏపీలో అధ్వానంగా ఉన్న రోడ్లపై తెలుగుదేశం - జనసేన పార్టీలు రెండు కలిసి 'గుంతల ఆంధ్రప్రదేశ్‌కు దారేది' పేరుతో 18, 19 వ తేదీల్లో నిరసనలు చేపట్టాలని పిలుపునిచ్చాయి. ఈ మేరకు ఓ కార్టూన్‌ను పవన్ కళ్యాణ్ పోస్ట్ చేశారు. బస్సు, ఇతర వాహనదారులు గుంతల్లో పడి పైకి ఎగురుతున్నట్లుగా వ్యంగ్యంగా ఈ చిత్రం ఉంది. జనసేన, టీడీపీ నేతలు, కార్యకర్తలారా గుంతల రోడ్లతో ఎన్నాళ్లు మనకు ఈ పాట్లు అని ఎక్స్‌లో పవన్ కళ్యాణ్ పోస్ట్ చేశారు.

# బీసీలను బెదిరించినప్పుడు మీరు ఎక్కడ వున్నారు? : వరుదు కళ్యాణి



**విశాఖపట్నం,కలంకౌంటర్ :** వైఎస్సార్‌సీపీ సాధికార బస్సు యాత్రకు విశేష స్పందన వస్తోందని ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి అన్నారు. శనివారం ఆమె మీడియా సమావేశంలో మాట్లాడుతూ బస్సు యాత్రకు వస్తున్న ఆదరణ చూసి టీడీపీకి వెన్నులో వణుకు పుడుతోందన్నారు. బీసీల తోకలు కట్ చేస్తానని చంద్రబాబు బీసీలను అవమానించారన్నారు. అసలు బీసీల గురించి మాట్లాడే హక్కు అచ్చెన్నాయుడికి వుందా?. టీడీపీ బీసీ మంత్రులు జయం జయం చంద్రన్న అంటూ భజన చేశారు. బీసీలను చంద్రబాబు బెదిరించినప్పుడు మీరు ఎక్కడ వున్నారు?. రాజ్యసభకు మీ పార్టీ ఎవరినైనా పంపించిందా ?. బీసీ జడ్జిలు వద్దని చంద్రబాబు లేఖ రాసినప్పుడు మీరు ఎక్కడ వున్నారు? అంటూ కల్యాణి ప్రశ్నించారు. టీడీపీకి 175 స్థానాల్లో అభ్యర్థులు లేక జనసేన, బీజేపీ, మిగిలిన పార్టీల కాళ్లు పట్టుకుంటున్నారు. బీసీల అభివృద్ధికి కులగణన అవసరం అంటే టీడీపీ ఎందుకు అడ్డుకుంటుంది. రాజ్యాంగ సూచనకు మించి ఏపీలో బీసీలకు మేలు జరిగింది. బీసీలకు సీఎం జగన్ బ్యాక్‌బోన్‌గా నిలిచారని వరుద కళ్యాణి అన్నారు.

# ఘనంగా డాక్టర్ అశోక్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు

**కందుకూరు,కలంకౌంటర్ :** డాక్టర్ బత్తుల అశోక్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుక ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి, ఒంగోలు శాసనసభ్యులు బాలినేని శ్రీనివాస్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కేకు కట్ చేసి డాక్టర్ అశోక్ కుమార్ కి తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వైఎస్ఆర్ సీపీ నాయకులు కార్యకర్తలు వీరిని గజమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కొండేపి మాజీ సమన్వయకర్త మాదాసి వెంకయ్య ఆరోగ్యశ్రీ స్పెషల్ ఆఫీసర్ యాదవుల అశోక్,వైఎస్ఆర్సిపి జోనల్ చైర్మన్ డాక్టర్ జీవన్ ముని, కొండేపి నియోజక వర్గం కార్యక్రమంలో సింగరాయకొండ మండలం మండల ఎంపీపీ కట్టా శోబారాణి, వైస్ ఎంపీపీషకీలా, సింగరాయకొండ మండల యువజన బాగా అధ్యక్షులు శీలం రాము,మూలగొండపాడు మాజీ సర్పంచ్ కిరణ్ కుమార్,చెప్పరా వెంకన్న, కనుమల్ల సర్పంచ్ మల్లినేని ఇందిరా, శానంపూడి సర్పంచ్ బలికూర బ్రహ్మయ్య, కలికివాయి సర్పంచ్ చిడిపూడి వెంకటరత్నం, బింగినిపల్లి సర్పంచి జెట్టి విజయలక్ష్మి ఎక్స్ ఏఎంసి రాపూరి ప్రభావతి, వడ్డేల కార్పొరేషన్ డైరెక్టర్ యనమల మాధవి, లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం చైర్మన్వామర్తి మాధవరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్నా బత్తిన చిన్న, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు తాండ రామ్మూర్తి,సింగరాయకొండ టౌన్ ప్రెసిడెంట్ షేక్ పటేల్,కరీం, సోమరాజు పల్లి ఎంపీటీసీ ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు మిత్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# విశ్వసుందరి అందాల పోటీలు : తళుక్కుమన్న భామలు









**విజయవాడ, కలంకౌంటర్ :** ఎల్‌సాల్వెడార్ రాజధాని శాన్ సాల్వెడార్‌లో విశ్వ సుందరి అందాల పోటీలు జరుగుతున్నాయి. ఈ పోటీల్లో భాగంగా నిర్వహించిన 'నేషనల్ కాస్ట్యూమ్ కాంపిటీషన్'లో వివిధ దేశాలకు చెందిన అందాల భామలు వేదికపై హొయలొలికించారు. మిస్ యూనివర్స్ ఫైనల్ పోటీలు ఆదివారం జరగనున్నాయి.

**మిస్ యూనివర్స్ ఫైనల్ పోటీలు :** ఈ ఏడాది మిస్ యూనివర్స్ ఫైనల్స్ శనివారం రాత్రి జరగనున్నాయి. 90 దేశాలకు చెందిన తెల్లజాతీయులు ఈ పోటీల్లో పాల్గొంటున్నారు. మిస్ దివా శ్వేతా శారదా భారత్‌కు ప్రాతినిధ్యం వహిస్తోంది. నేషనల్ కాస్ట్యూమ్ షోలో ఆమె దేవ కన్యలా మెరిసింది. ఇది కాకుండా, చాలా మంది భారతీయ మహిళలు ఇప్పటికే మిస్ యూనివర్స్‌గా ఎన్నికయ్యారు. హర్నాజ్ సంధు 2021లో కిరీటాన్ని గెలుచుకున్నాడు. అయితే సుస్మితా సేన్ భారత్ నుంచి తొలిసారి ఈ కిరీటాన్ని గెలుచుకుంది. అయితే.. చండీగఢ్‌కు చెందిన 23 ఏళ్ల శ్వేతా శారదా ప్రతిష్టాత్మక మిస్ యూనివర్స్ అందాల పోటీలో భారతదేశానికి ప్రాతినిధ్యం వహిస్తోంది. శనివారం ఎల్ సాల్వడార్‌లో జరిగే ఫైనల్‌లో విజేతను ఎంపిక చేస్తారు. మిస్ యూనివర్స్ పోటీల్లో భాగంగా గురువారం జాతీయ కాస్ట్యూమ్ షో జరిగింది. ఈ పోటీల్లో శ్వేతా శారద 'కవచం దేవత' థీమ్‌పై రూపొందించిన దుస్తులను ధరించి ఆకట్టుకుంది. ఆమె జాతీయ పుష్పం, కమలం నుండి ప్రేరణ పొందిన కిరీటాన్ని ధరించింది. అదనంగా, జాతీయ పక్షి నెమలిని ప్రతిబింబించేలా దుస్తులు ఎంబ్రాయిడరీ చేయబడ్డాయి.

సవాళ్లను ఎదుర్కొనే బలమైన భారతదేశానికి చిహ్నంగా డిజైనర్ నిధి ఈ దుస్తులను రూపొందించారు. చండీగఢ్‌లో జన్మించిన శ్వేత ప్రతిష్టాత్మక మిస్ దివా యూనివర్స్ టైటిల్‌ను గెలుచుకుంది. 15 మంది ఫైనల్స్‌కు చేరుకుని వారిని ఓడించి తెల్ల కిరీటాన్ని గెలుచుకున్నారు. ఆమె 2022 విజేత దివితా రాయ్ కిరీటాన్ని గెలుచుకుంది. ఫెమినా మిస్ ఇండియా గ్రూప్‌లో భాగమైన మిస్ దివా మిస్ యూనివర్స్ కోసం భారతదేశ ప్రతినిధుల ఎంపికలో కీలక పాత్ర పోషిస్తుంది. ప్రపంచవ్యాప్తంగా జరిగే నాలుగు అంతర్జాతీయ అందాల పోటీల్లో ఇది ఒకటి. చండీగఢ్‌కు చెందిన శ్వేతా శారదా (23) 16 ఏళ్ల వయసులో తన తల్లితో కలిసి ముంబైకి వచ్చింది. ఫెమినా బ్యూటీ పేజెంట్ ప్రకారం, ఆమె ఇందిరా గాంధీ నేషనల్ ఓపెన్ యూనివర్సిటీ నుండి బ్యాచిలర్ డిగ్రీని అందుకుంది. ఆమె ఆగస్టు 27న జరిగిన మిస్ దివా 2023 పోటీల 11వ ఎడిషన్‌ను గెలుచుకుంది మరియు టైటిల్‌ను గెలుచుకుంది. డాన్స్ ఇండియా డ్యాన్స్, డ్యాన్స్ దీవానే, డ్యాన్స్ ప్లస్ సహా పలు రియాల్టీ షోలలో పాల్గొన్న శ్వేత ఝలక్ దిఖ్లా జాలో కొరియోగ్రాఫర్ కూడా.

# మచిలీపట్నం హిందూ కళాశాలకు నిధులు విడుదల చేయాలి

● జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్



**గుంటూరు,కలంకౌంటర్ :** ఎంతో ఉదార త... మరెంతో సదాశయంతో ఆవిర్భవిం చిన మచిలీపట్నం హిందూ కళాశాల దైన్య స్థితిని చూశాక తీవ్రమైన ఆవేదన కలుగుతోందని జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ అన్నారు. బ్రిటిష్ విద్యతో భారతీయత కనుమరుగైపోతుందన్న ఆందోళనతో దేశ భక్తులు కొందరు కలిసి 1856 లో స్థాపించిన ఈ విద్యా పీఠం నేడు వైసీపీ పాలకుల నిర్లక్ష్యానికి మసక బారిపోతోంది. చివరకు అధ్యాపకులు, సిబ్బందికి నెలనెలా జీతాలు ఇవ్వలేని దయ నీయ స్థితిలో కొట్టుమిట్టాడుతోంది. ఎయిడెడ్ కళాశాలగా రూపాంతరం చెందిన ఈ సంస్థకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుంచి నిధులు రావాల్సి ఉంది. అయితే నిధులు రావడం ఆగిపోగా, రూ.2 కోట్లకు బకాయిలు చేరుకున్నాయి. జీతాలు లేక అల్లాడిపోతున్న సిబ్బంది చివరకు చేసేది లేక కోర్టు మెట్లు ఎక్కారని తెలిసింది. గత్యంతరం లేని పరిస్థితిలో భవిష్యత్తు అవసరాలకు పనికి వస్తాయని ఏర్పాటు చేసుకున్న భూములను తెగనమ్ముకొవడానికి యాజమాన్యం సిద్ధపడాల్సి వచ్చింది. కళాశాల పేరు మీద 14 ఎకరాల భూమి ఉంది. భవిష్యత్తులో మరెన్నో విద్యాసంస్థల ఏర్పాటుకు ఈ స్థలాన్ని రిజర్వు చేసి.. కళాశాల కమిటీ యాజమాన్యం ఉంచింది. అయితే సిబ్బంది జీతాలు చెల్లించడానికి ఈ భూములను అమ్మకానికి పెట్టిన విషయం తెలిసి చాలా బాధ కలిగిందన్నారు. జగనన్న విద్యా కానుక పేరిట నాసిరకం బ్యాగులు, బూట్లు విద్యార్థులకు ఇచ్చి కోట్లు కొల్లగొట్టడానికి దారులు వెతికిన ప్రభుత్వ పెద్దలకు ఉన్నతాశయంతో ఏర్పాటైన ఈ కళాశా లకు రూ.2 కోట్లు ఇచ్చేందుకు దారులు కనపడలేదంటే ఆశ్చర్యమే. ఈ ప్రభుత్వ విద్యా విధానం చూస్తుంటే "ఉట్టికి ఎగరలేనమ్మ స్వర్గానికి ఎగిరిందంట!" అన్న సామెత గుర్తుకు వస్తోంది. ఉగ్గు పాలతోనే పిల్లలందరికి ఇంగ్లీష్ నేర్పుతామంటున్న ఈ సర్కారు , ఉన్నతమైన ఆశయంతో ఏర్పాటైన మచిలీపట్నం కళాశాలను ఎందుకు రక్షించడం లేదో అర్థం కావడం లేదు. ఈ కళాశాలకు నిధులు ఇస్తే తమకు వచ్చేది ఏమీ ఉండదన్న భావనా? లేదా భారతీయ మూలాలతో ఏర్పాటైన ఈ విద్యాసంస్థ మనకెందుకులే అన్న నిర్లక్ష్యమా? తెలియడం లేదు. ఎంతో చరిత్ర కలిగిన ఈ కళాశాలకు తక్షణమే నిధులు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. వైసీపీ సర్కారు ఈ కళాశాల పునర్ వైభవానికి కృషి చేయకపోతే ఎన్నికల అనంతరం జనసేన పార్టీ ఆ బాధ్యతను తీసుకుంటుందని ఈ సందర్భంగా హామీ ఇస్తున్నానని జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు.

# కాంగ్రెస్, టిడిపి నుండి 20 కుటుంబాలు బిఆర్ఎస్ లో చేరికలు



**మధిర, కలంకౌంటర్ :** చింతకాని మండలంలో కాంగ్రెస్ పార్టీకి ఆ పార్టీ నేతలు భారీ షాక్ ఇచ్చారు. శనివారం మండలం లోని పందిళ్ళపల్లి, గాంధీనగర్ గ్రామల్లో జరిగిన బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా పందిళ్లపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన గ్రామ మాజీ సర్పంచ్ దేవరపల్లి జితేందర్ రెడ్డి వారి సోదరులు ప్రవీణ్ రెడ్డి గులాబీ తీర్థం పుచ్చుకున్నారు. అలానే గాంధీనగర్ గ్రామంలో కాంగ్రెస్, టిడిపి పార్టీల నుండి 20 కుటుంబాల వారు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరందరికీ కొండబాల కోటేశ్వరరావుతో కలిసి బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి లింగాల కమల్ రాజు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.. కెసిఆర్ చేసిన అభివృద్ధి తో పాటుగా అమలు చేసిన సంక్షేమ పథకాలను చూసి ఆయనకు ఈ ఎన్నికల్లో మద్దతుగా నిలిచేందుకే బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు చింత నిప్పు కృష్ణ చైతన్య గారు పాల్గొన్నారు.

# భట్టి విక్రమార్క గెలుపుకై కలిసికట్టుగా సాగుదాం



**మధిర,కలంకౌంటర్ :** మధిర క్లబ్ కాంప్లెక్స్ లో టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు వాసిరెడ్డి రామనాథం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రంగా హనుమంతరావు, టిడిపి పట్టణ అధ్యక్షుడు మల్లాది హనుమంతరావు ఆధ్వర్యంలో టిడిపి నాయకులు కాంగ్రెస్ నాయకులు మధ్య సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథ మాట్లాడుతూ అధిష్టానం మేరకు కాంగ్రెస్ పార్టీతో ముందుకు సాగుదామని కలిసికట్టుగా పనిచేసి మధిర కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మల్లు భట్టి గెలుపుకై కృషి చేద్దామని అందుకే ప్రతి టిడిపి కార్యకర్త నాయకులు ఈనెల 20తేదిసోమవారం సాయంత్రం ఐదు గంటల నుండి అన్ని డివిజన్లో టిడిపి , కాంగ్రెస్ శ్రేణులు కలిసి విస్తృత ప్రచారం చేసి మల్లు భట్టి విక్రమార్క అత్యధిక మెజార్టీ గెలుపు కోసం కృషి చేద్దామని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మిరియాల వెంకటరమణ, విజయ్ కుమార్, మొండితోక సుధాకర్, మ–ంనుగోటి వెంకటేశ్వర్లు, చెరుకూరి నాగార్జున, యన్నం కోటేశ్వరరావు, చెరుకూరి కృష్ణారావు, శ్రీహరి. మరియు టిడిపి నాయకులు,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# వైఎస్సార్ జగనన్న సంపూర్ణ భూ హక్కు భూ రక్ష మరియు స్వామిత్వ కార్యక్రమం ప్రజలకు ఒక వరం - ఎంపీటీసీ తాండ్ర సాంబశివరావు



**కర్లపాలెం, కలంకౌంటర్ :** వైఎస్సార్ జగనన్న సంపూర్ణ భూ హక్కు భూ రక్ష మరియు స్వామిత్వ అనే కార్యక్రమంలో భాగంగా బాపట్ల జిల్లా కర్లపాలెం మండలం నల్లమోతు వారి పాలెం గ్రామ సచివాలయం లో జరిగిన గ్రామ సభలో పాల్గొని గ్రామ ప్రజలకు మరియు సచివాలయం సిబ్బంది కి తగు సూచనలు సలహాలు ఇస్తున్న సర్పంచ్ మాడా సుబ్రహ్మణ్యం మరియు ఆ సెగ్మెంట్ ఎంపీటీసీ సభ్యులు మరియు బాపట్ల జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీటీసీ తాండ్ర మాట్లాడుతూ గ్రామాలలో పోలాల కు సర్వే చేయటమే కాకుండా పటిష్టంగా నివాస స్థలాలు కూడా సర్వే చేసి ప్రజలకు శాశ్వత భూ హక్కు కల్పించుట కు జగనన్న ప్రభుత్వం ఈ వైఎస్ఆర్ జగనన్న భూ హక్కు భూ రక్ష మరియు స్వామిత్వ అనే కార్యక్రమాన్ని ప్రారంభించింది అని తెలియ జేశారు. ఈ కార్యక్రమాన్ని ఉపయోగించు కొని ప్రజలు నివాస స్థలాల పై ఉన్న భూ సమస్యలు కూడా పరిష్కరించు కోవచ్చు అని తెలియ జేశారు. సచివాలయం సిబ్బంది మరియు వాలంటీర్లు గ్రామస్తులకు ఈ కార్యక్రమం గురించి ప్రజలకు అవగాహన కల్పించాలి అని తెలియ జేశారు.


# సమరసత సేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో హిందూ సమ్మేళనాలు..



**కర్లపాలెం, కలంకౌంటర్ :** సమరసత సేవా ఫౌండేషన్ హిందూ సమ్మేళనాల లో బాగంగా రామకృష్ణ సేవా సమితి ప్రాంగణంలో ఆదివారము ఉదయం 9 గంటల నుండి భజన సంకీర్తనలు 10 గంటలకు శ్రీశ్రీశ్రీ ప్రజ్ఞానంద సరస్వతి బాలస్వామి వారికి ఘనంగా స్వాగతం పలికి శోభాయాత్ర నిర్వహించి సమ్మేళనం సభ నిర్వహిస్తున్నట్లు కర్లపాలెం మండల కన్వీనర్ నందిపాటి శివ నాగమల్లేశ్వరరావు తెలిపారు అనంతరం అన్న ప్రసాదం. ఈ సమ్మేళనంలో సమరసత సేవా ఫౌండేషన్ రాష్ట్ర కన్వీనర్ వేముల సుబ్బారావు తదితరులు హాజగుతారన్నారు హిందూ సమ్మేళనాలకు భజనసంఘాలు, పారాయణ సంఘాలు అయ్యప్ప, భవానీ దీక్షా సంఘాలు గుడి కమిటీ సభ్యులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ధర్మ ప్రచారక్ జంజనం హేమశంకరరావు ఊటుకూరు శ్రీనివాసరావు, రవికుమార్ తూనుగుంట్ల లలిత బాబు, ధర్మ ప్రచారక్ అక్కల సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న వచ్చాకే నగరానికి మహర్దశ

● విజయవాడ నగర అభివృద్ధి పై బహిరంగ చర్చకు సిద్ధం ●టిడిపి జనసేన నాయకులు బహిరంగ చర్చకు రావాలి ● పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు





**విజయవాడ,కలంకౌంటర్ :** స్థానిక విద్యాధరపురం 44వ డివిజన్ లోని సుమారు 45 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న పలు రోడ్లకు మాజీ మంత్రి, పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు శనివారం శంకుస్థాపన చేశారు. అనంతరం నూతనంగా వేసిన భారత్ గ్యాస్ గొడౌన్ రోడ్డును ప్రారంభించారు. ఈ సందర్భంగా వెలంపల్లి మాట్లాడుతూ 44లక్షల రూపాయలతో చేస్తున్న పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసుకోవడం జరిగిందన్నారు. జగనన్న వచ్చాకే నగరానికి మహర్దశ పట్టిందని, అన్ని ప్రాంతాలు అభివృద్ధి చేస్తున్నామన్నారు. ప్రజలకు కావలసిన అన్ని మౌలిక వసతులు చేస్తున్నట్లు తెలిపారు. విజయవాడ నగర అభి వృద్ధి జగనన్నతోనే సాధ్యమైనదన్నారు. రాజకీయాలు చేయకుండా ప్రజలకు సేవ చేస్తున్నామని తెలిపారు. పవన్ కళ్యాణ్ లోకేష్ చంద్ర బాబు దిక్కుమాలిన వారని, నెలకు ఒక్కసారి వచ్చే పవన్ కళ్యాణ్ ఈ రాష్ట్రానికి అవసరమా అని ప్రశ్నించారు. చంద్రబాబు జైలులో ఉన్నపుడు ప్రారంభించిన భువనేశ్వరి ఓదార్పు యాత్ర ఎక్కడ ఉందని ప్రశ్నించారు. రాజకీయ డ్రామాలు కట్టి పెట్టాలన్నారు. ఈ రాష్ట్రానికి మళ్ళీ జగన్నే కావాలని ప్రజలంతా కోరుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, స్థానిక డివిజన్ కార్పొరేటర్ మైలవరపు రత్నకుమారి దుర్గారావు, మైలవరపు కృష్ణ, వీరంకి సత్యనారాయణ, చిట్టూరి రాఘవరావు, లయన్ కుమార్, ఇనపకుర్తి రాము, ఏజీఎల్ నారాయణ, గుంటుపల్లి రామదాసు, కారంశెట్టి రాధ, నెరుసు సీతారామయ్య, ఎన్ సర్వేశ్వరరావు, మూర్తి రామకృష్ణ, డోకుపర్తి సుభాకర్, సుధాకర్, డోకిపర్తి సూర్యనారాయణ, వీరజాల మధు, వళ్ళం రవి కుమార్, అంకాన్ని నాగరాజు, దుర్గా రెడ్డి, అద్దేపల్లి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**కందుకూరు,కలంకౌంటర్ :** కందుకూరు పట్టణంలోని ముత్తరాశిపాలెం కు చెందిన మత్స్యకార సంఘం సభ్యుడు గుబ్బరబోయిన రమేష్ బాబు శుక్రవారం అర్ధరాత్రి అనారోగ్యంతో మృతి చెందారు. రమేష్ బాబు పార్థీవ దేహానికి మత్స్యకార సంఘం నాయకులు, సభ్యులు కలిసి నివాళులు అర్పించి సంతాపాన్ని తెలిపారు. మత్స్యకార సంఘం తరపున మట్టి ఖర్చులకు గాను 10'000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని వారి కుటుంబానికి అందజేసారు. రమేష్ బాబు మృతి బాధాకరమని ఆయన కుటుంబానికి అండగా ఉంటామని మత్స్యకార సంఘం అధ్యక్షులు కొంగల నాగరాజు తెలిపారు.

**తెలుగుదేశం పార్టీ నాయకులు పరామర్శ ఆర్థిక సహాయం..** మత్స్యకారుడు రమేష్ బాబు మరణ వార్త తెలుసుకున్న కందుకూరు టిడిపి ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు. తెదేపా నాయకుడు పిడికిటి వెంకటేశ్వర్లు సానుభూతి వ్యక్తం చేశారు.



## వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సెక్రటరీ శుభాకాంక్షలు




**బెంగుళూరు,కలంకౌంటర్ :** బెంగుళూరు హెూటల్ కనిష్క లో కలం కౌంటర్ ఈ – పేపర్ ఆవిష్కరణ చేసిన వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సెక్రటరీ ఇరుకుల్ల రామకృష్ణ, ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ రవిచంద్రన్, అడ్మినిస్ట్రేషన్ వైస్ ప్రెసిడెంట్ హెచ్ ఎస్ నాగ భూషణ తదితరులు.పత్రిక అధినేత రవికుమార్ కు శుభాకాంక్షలు తెలిపారు.

## శుభాకాంక్షలు తెలిపిన తిరుపతి యువత



**తిరుపతి,కలంకౌంటర్ :** కలం కౌంటర్ ఈ – పేపర్ ఆవిష్కరణ చేసి పత్రిక యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపిన తిరుపతి నగరం యువత. ఈ కార్యక్రమం లో పెడబల్లె వికాస్, కోడూరు కార్తీక్, మెతుకు శబరీష్ తదితరులు పాల్గొన్నారు.


కలం కౌంటర్ దినపత్రిక ఈ - పేపర్ ప్రారంభించిన

సందర్భంగా పత్రిక యాజమాన్యానికి
మరియు కార్తీక మాసం సందర్భంగా
ప్రతి ఒక్కరికీ శుభాకాంక్షలు


భగవంతునికి భక్తునికి అనుసంధానమైనది
అంబికా దర్బార్ బత్తి
అమ్మనూ మర్చిపోలేము...! అంబికానూ మర్చిపోలేము



పవన్‌ధీర్ ఎంటర్‌ప్రైజెస్ ప్రైవేట్ లిమిటెడ్.®
పోతిరెడ్డి ప్రాజెక్ట్స్ LL.P®
PAWANDHEER CONSTRUCTION STUDIO™
Dream | Design | Develop | Deliver
An ISO 9001:2015 Certified
స్థలము కొనాలా? ఇల్లు నిర్మించాలా?
అన్ని బిల్డింగ్ మెటీరియల్స్ హోల్‌సేల్ ధరలకి
లభించే ప్రదేశం కావాలా ? కాల్ చెయ్యండి
733 744 34 77 | 08672 25 34 77
జిల్లా పరిషత్ సెంటర్, మచిలీపట్నం



మా కస్టమర్లకు, ప్రజా ప్రతినిధులకు, అధికారులకు
దీపావళి శుభాకాంక్షలు

SJS Jewellers
Wholesale In All Jewellery Items
Shop No. 3 & 8 First Floor, JAIHIND Theatre Complex,
Governorpet Rajagopalachari Street, VIJAYAWADA -2.
Main Road, NARASARAOPET-522 601. Guntur Dist.



3 Nights | 4 Days
Goa
LOTUS HOLIDAYS
PACKAGE COST ₹7,994* PP.
NORTH GOA | SOUTH GOA

SCAN QR FOR ITINERARY
Package Includes :
- 03 Nights Accommodation
- 03 Breakfast + Dinner
- 01 Day South Goa Tour by Bus
- 01 Day North Goa Tour By Bus
- Old Airport / Bs / Railway Station Pickup & Drop on Private Basis

+91 70936 09947
+91 89770 39947
30,000 + CUSTOMERS | 30 + TEAM | 4 + OFFICES


Printed,Published and owned by Chitta Vasavidevi Printed at Rama Offset Printers, 7th ward, Ponnuru, Guntur District-522 124 Andhra Pradesh and Published at 7th ward, Ayyappa Nagar, Ponnuru-522 124, Guntur District. Andhra Pradesh. Editor : Chitta Vasavidevi. RNI No.APTEL/2016/69464, Phone No.9346935672, kalamcounter@gmail.com

# అంగరంగ వైభవంగా కలంకౌంటర్ ఈ-పేపర్ ప్రారంభోత్సవం














## బీ.సీ లకు పత్రికా పరంగా అండగా కలంకౌంటర్ దినపత్రిక





**మచిలీపట్నం కల్చరల్,కలంకౌంటర :** బీ.సీ ల అభ్యున్నతి కోరుకుంటూ, బీసీలకు పత్రికా పరంగా అండగా ఉంటున్న కలం కౌంటర్ దినపత్రిక దిన దినాభి వృద్ధి చెందాలని బీ.సీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు శేకు బోయిన సుబ్రహ్మణ్యం ఆకాంక్షించారు. శనివారం కన్యకా పరమేశ్వరి దేవస్థానం లో కలం కౌంటర్ ఈ – పేపర్ ప్రారంభోత్సవ కార్యక్రమం లో పాల్గొన్న బీ.సీ సంక్షేమ సంఘం కృష్ణాజిల్లా అధ్యక్షులు శేకు బోయిన సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ బి. సి. సంఘం చేపట్టే ప్రతి కార్యక్రమాన్ని కలం కౌంటర్ లో ప్రచురించడం ద్వారా బి. సి. లకు అండగా నిలబడుతున్నారని సంతోషం వ్యక్తపరిచారు. అనంతరం కలం కౌంటర్ దినపత్రిక అధినేత రవికుమార్ ను బి. సి. నాయకులు పుష్పగుచ్చం, దుశాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బెల్లంకొండ రవి, ధనికొండ చిన్ని, నిక్కు రాధాకృష్ణ, జన్ను గోవిందు, చేబోయిన కోటేశ్వరరావు, ఎం.పవన్ తదితర బి. సి. నాయకులు పాల్గొన్నారు.

## మోతి నగర్ వాసవి క్లబ్ శుభాకాంక్షలు



**హైదరాబాద్,కలంకౌంటర్ :** హైదరాబాద్ లో కాచిగూడ వైశ్య హాస్టల్ లో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ V102A గవర్నర్ భాస్కర్ గుప్త, వాసవి క్లబ్ మోతి నగర్ ప్రెసిడెంట్ చిట్టా ప్రసాద్ ఆధ్వర్యం లో కలం కౌంటర్ ఈ –పేపర్ ఆవిష్కరణ చేసి పత్రిక యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు.

## సినీ నటులు శుభాకాంక్షలు



**హైదరాబాద్,కలంకౌంటర :** హైదరాబాద్ లో కలం కౌంటర్ ఈ –పేపర్ లాంచ్ చేసిన సినీ నటులు తల్లాడ సాయికృష్ణ & హీరోయిన్ స్వప్న చౌదరి. పత్రిక అధినేత రవికుమార్, సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో టీం మెంబర్స్ – అమ్మినేని లక్కీ, యకన్న, దీపక్ లు పాల్గొన్నారు.

## శుభాకాంక్షలు తెలిపిన ఉప్పల శ్రీనివాస గుప్త



**హైదరాబాద్,కలంకౌంటర్ :** హైదరాబాద్ లో ఈ – పేపర్ ఆవిష్కరణ చేసిన తెలంగాణ టూరిజం కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస గుప్త. పత్రిక యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. వాసవి క్లబ్ ప్రతినిధులు చిట్టా ప్రసాద్, తదితరులు.

## అధ్యాపకులు, విద్యార్థుల శుభాకాంక్షలు







**పెడన (కృష్ణా జిల్లా),కలంకౌంటర్ :** శ్రీ వాసవి ఇంజనీరింగ్ కాలేజ్ అధ్యాపకులు, విద్యార్థులు కలం కౌంటర్ ఈ – పేపర్ ఆవిష్కరణ చేసి పత్రిక యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు.

## కలంకౌంటర్ ఈ పేపర్ ని ఆవిష్కరించిన డాక్టర్ నారాయణరావు



**బాపట్ల, కలంకౌంటర్ :** చలపతి డెంటల్ క్లినిక్ డాక్టర్ వి నారాయణ రావు కలం కౌంటర్ తెలుగు దినపత్రిక ఈ పేపర్ ని వారి హాస్పటల్లో ఆవిష్కరించి యాజమాన్యానికి సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. డాక్టర్ రాయణరావు మాట్లాడుతూ కలంకౌంటర్ తెలుగు దినపత్రిక పత్రిక నిర్వహణలోనూ ప్రజలకు ప్రభుత్వానికి ఒక వారధిగా పనిచేస్తుందని ప్రజల సమస్యలు ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి తెలియజేసి వారి సమస్యలను పరిష్కరించే విధంగా పత్రిక నిర్వహణ చేయాలని మాట్లాడారు.

## ఈ - పేపర్ ప్రారంభ శుభాకాంక్షలు



**మోపిదేవి,కలంకౌంటర్ :** కలంకౌంటర్ ఈ పేపర్ ఫోన్లో చూస్తున్న మోపిదేవి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానం ఆలయ సహాయ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు.

## శుభాకాంక్షలు



**హైదరాబాద్,కలంకౌంటర్ :** తెలంగాణ స్టేట్ హై కోర్ట్ స్టాండింగ్ కౌన్సిల్ ఫర్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ న్యాయవాది శ్రీ వి రామకృష్ణా రెడ్డి హైదరాబాద్ లో కలం కౌంటర్ ఈ – పేపర్ ఆవిష్కరణ చేసి పత్రిక యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు.

# అంగరంగ వైభవంగా కలంకౌంటర్ ఈ-పేపర్ ప్రారంభోత్సవం










**మచిలీపట్నం కల్చరల్,కలంకౌంటర్ :** కలం కౌంటర్ ఈ - పేపర్ ప్రారంభోత్సవం శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానం లో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా పలువురు అతిధులు ప్రసంగించారు. మచిలీపట్నం పూర్వ ఛైర్మన్ షేక్ సలార్ దాదా మాట్లాడుతూ కలం కౌంటర్ నిబద్ధతతో వార్తలు అందించే పత్రిక అని ప్రశంసించారు. అగ్రికల్చరల్ మార్కెట్ కమిటీ పూర్వ చైర్మన్ అచ్చాబా మాట్లాడుతూ కలంకౌంటర్ విష్వాక్షికమైన వార్తలు అందజేస్తూ అన్ని వర్గాల ప్రజల మన్ననలు పొందుతున్న దన్నారు. ప్రముఖ న్యాయవాది లంకి శెట్టి బాలాజీ మాట్లాడుతూ నాడు కృష్ణ పత్రికను నిర్వహించిన ముట్నూరి కృష్ణారావు తరహా లో నేడు రవికుమార్ విలువలు పాటిస్తూ కలం కౌంటర్ పత్రికను నిర్వహిస్తున్నారన్నారు. మచిలీపట్నం మాజీ చైర్మన్, కన్యకా పరమేశ్వరి దేవస్థానం పాలకవర్గ కార్యదర్శి మోటమర్రి వెంకట బాబా ప్రసాద్ మాట్లాడుతూ కలంకౌంటర్ పత్రిక నగరంలోని వార్తలతో పాటు అన్ని ప్రాంతాల వార్తలను ప్రచురిస్తూ ఉభయ తెలుగు రాష్ట్రాలలో ఖ్యాతి గడించడం ముదావహ మన్నారు. కన్యకా పరమేశ్వరి దేవస్థానం పాలకవర్గ అధ్యక్షుడు మామిడి మురళీకృష్ణ మాట్లాడుతూ కన్యకా పరమేశ్వరి ఆలయంలో మాజీ మంత్రి ప్రస్తుత శాసనసభ్యుడు పేర్ని వెంకట్రామయ్య (నాని) చేతులు మీదుగా ప్రారంభించబడిన కలం కౌంటర్ దినపత్రిక ఇంతింతై వటుడింతై అన్న చందంగా ఎదుగుతూ అందరి మన్ననలు పొందడం శ్లాఘనీయ మన్నారు. కో ఆప్షన్ సభ్యులు బేతపూడి రవి,తుమ్మలపల్లి జగన్నాధం మాట్లాడుతూ పత్రికా రంగంలో వున్న అనుభవం తొ రెండు తెలుగు రాష్ట్రాల్లో వేలాది మంది పాఠకుల గుండెల్లో సుస్థిర స్థానం పొందడం గొప్ప విషయం అన్నారు.











Printed,Published and owned by Chitta Vasavidevi Printed at Rama Offset Printers, 7th ward, Ponnuru, Guntur District-522 124 Andhra Pradesh and Published at 7th ward, Ayyappa Nagar, Ponnuru-522 124, Guntur District. Andhra Pradesh. Editor : Chitta Vasavidevi. RNI No.APTEL/2016/69464, Phone No.9346935672, kalamcounter@gmail.com